# శ్రీసాయి సుదర్శనగీత

సృష్టి పటలం

ఓం శ్రీ పరమాత్మనే నమః

సాయి శివహరి ఓం

శ్రీ సాయి సుదర్శన గీత

## పంచమ అధ్యాయము — కర్మ సన్న్యాస యోగము

(1) (22-09; ఇరవై నాలుగవ రోజు)

| | |
|---|---|
| 1. | సర్వజీవుల యెడ సముడనై ఉన్నాను - సర్వాంతర్యామినై నిను గనుచున్నాను.. <br> రాముండ, కృష్ణుండ, ఈశుండ, దత్తుండ నేను - నీ దరినున్నాను, నన్నరయ లేవేవో నేవెట్టి భక్తుడవు.! |
| 2. | దిక్కులన్నిటిని నేను అంబరములై ధరింప - దిక్కంచు లేకున్నవారికి పెద్దదిక్కునై నేనుండ <br> దిగంబరుడని తెగపలుకుచున్నారు - నన్నరయలేవైతి నీవేమి భక్తుడవు....! |
| 3. | ఏడేడు జన్మాల క్రింద బంధము, ఇది నిను వదలలేని - యనుబంధ మనుకొన్న, <br> ఫాలాక్షుడ నైనాను పాలకుడ నైనాను - భక్తుండ దత్తుండ నైనాను <br> భక్తులకు దత్తుండ నైనాను — నన్నరయ లేవైతివి నీవేమి భక్తుడవు....! |
| 4. | నానీడ నీకున్న నీవేడ పోయేవు నీలోనే నేనున్న నన్నేల వెదికేవు చిద్విలాసుండనై.. <br> శిరిడినాథుండనై హృదయాంతరవర్తినై  నర్తించుచున్నాను .. <br> నీవేల నేనేల నీ నీడ నేనుండ శ్రీసాయినాథుండ శిరిడి పురీశుండ....! |
| 5. | భువికి వల్లభుండనై భువినేలిన శ్రీపాదవల్లభుడ సృజన పాలకుడ శ్రీసాయి వల్లభుడ ననుగన అక్కల్లకోట మహారాజు నైనాను దత్తుని సముని అవతార మైనాను కూకటి వేళ్ళతో కుళ్ళు తొలగించ మర్రిచెట్టు నీడనై మరి విస్తరించాను నీవేల నేనీడ నా నీడ నీకుండ నీవేడ బోవేల....! |
| 6. | దుఃఖాల నేడ్చేవు కలిమున్న పొంగేవు కలిమి లేముల నొక్క కలగా కాంచుము సమముగా పంచితి యతుడవై నను చేరు స్థిత ప్రజ్ఞత నిల్చు స్థితి నీకు కలిగింతు నీ సాయి దేవుండ శ్రీసాయి నాథుండ....! |
| 7. | శ్రీసుధా యోగమ్ము — ఓంకార నాదమ్ము - బ్రహ్మాను వాదమ్ము — వేదాల సారమ్ము |

| | |
|---|---|
| 8. | ఔరా జనులెంతటి మూఢులో కదా ..! మూడు నాళ్లలో ముగియు జీవితములోన<br>సుత, పతి, సతీ, బాంధవులపై ఎంతటి వ్యామోహములు పెంచుకొందురో....! |
| 9. | కాలము రాగ కనుమరుగైన ఏడ్తురు గాని – మదిలోనున్న భగవంతుని అన్వేషింప నేర్తురే<br>నిత్యుడై, నిఖిలుడై నిలుచు నీరజాక్షు నెవరు చింతింతురు నిజమై నిలుచు<br>నీపతి జగపతి కాడా యోచించి చూచినన్....! |
| 10. | దేనికి ఏడ్వవలెనో తెలియని మూర్ఖులైతిరి... మాయా బాంధవ్యములు బాధించును గాని<br>భవంబు దాటించలేవు, ఆద్యంతమైన భగవంతుని పాదముల్ అంతరంగ మందు యుండ<br>నీ కనులకున్ దోచని మరుక్షణము నాకై అన్వేషించి రోదనల్ చేయుట నిక్కంబు కాదే<br>నిజమిది నమ్ము నీరజాక్షుని చేరు....! |
| 11. | ఏ పూట, ఏమాట, స్వామి బాటనే చేరిన నీబ్రతుకు పూదోట, నాచేత ఈరాత నిశ్చింత దోపింతు<br>నే నఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడ రాజాధిరాజ శ్రీ సాయినాథుండ భక్తార్థి పాలకుండను....! |
| 12. | నీ తాతకు తాత, నీ తాతముత్తాత, ముత్తాత తాతను.. నీకు ముత్తాతను ఏమిరా నాకన్న<br>నీవు ఎన్ని యేళ్ళ చిన్న..? చెప్పినది వినకున్న చెడిపోవుదురు కదన్న....! |
| 13. | ఓంనమః నుండి ఓర్పుగా చెప్ప నీవంటి భక్తులు నాకెందరన్నా !<br>కోట్లలో కోట్లగా, కోటాను కోట్లగా, నను కోరు భక్తులు ఇంకెందరన్నా....! |
| 14. | అందుకే ఈగీత చెపుతున్న, నీరాత రాస్తున్న, నీబాట వేస్తున్న<br>నీచేత పెడుతున్న ఈమాట వినరా చెప్పింది వినకున్న చెడిపోవుదువు కదన్నా |
| 15. | పసిడి పళ్ళెమందు పంచ భోజనములు లేకున్నా అరచేతి చిప్పలో అర్ధ అరటిపండే యున్న<br>అది తిన్న తృప్తన్న — లేదనుచు ఏడుపెందుకన్నా చెప్పింది వినకున్న — చెడిపోవుదువు కదన్నా....! |
| 16. | ఆద్యంతమైన నా అడుగులే నమ్ముకో - అవి ఏడ ఉన్నవో నన్నర్థించు చెప్తాను...<br>తిండి కేడుస్తవు, బట్ట కేడుస్తవు, నీపొట్ట కేడుస్తవు ఇది శాశ్వతము కాదు —<br>చెప్పింది వినకున్న చెడిపోవుదురు కదన్నా...! |
| 17. | నీ మేను దొఱిగిన నీవెంట ఏదొచ్చు ఏడ్చేటి ఏడుపు నాకోసమై ఏడువు చాలు, ఏడేడు జన్మాల<br>నరకాలు దాటింతు అరటిపండు తిన్నా గంజి నీళ్లైనా గళము దాటిన వెంట అంతా ఒకటే అన్న....! |

| | |
|---|---|
| 18. | రుచులేమి, పచులేమి, మతిలేద నీకు అంతా ఒకటే అను దృష్టితో చూడు అడుగడుగులో నేను,<br>అవనంత నేను, మదిలోన నేను, గుడిలోన నేను సాయిరూపుండనై తోచుచున్నాను ....! |
| 19. | పరిపూర్ణుడివిగా పరమాత్మను చేరుకో..కదళీఫలము వలిచి తినిపించినట్లు<br>కదిలిపోతూ నీకై ఈ గీత రాస్తున్న ఇది చివరిమాట ననుచేరు బంగారు మాట....! |
| 20. | నీవు ఏది చేయకు చేయింతు నేను ప్రతి పలుకు పలికింతు, ప్రతి చేత చేయింతు, ఈగీత రాయింతు,<br>నీగీత తుడిపింతు, రాసేది ఎవరు..? రాయించేది ఎవరు..? ఈ కలము, ఈ గళము, ఆ బలము<br>అంతా నేనే..నన్ను నమ్మిన చాలు నడిపింతు రథము నిశ్చింత నీవుండు నాభక్త బంగారు కొండ....! |
| 21. | నాఅండ నీకున్న వ్యాసుడవు కావా భాసుడవై నీవు భాసిల్లగలవు, భగవంతుడవుదు నా భాగ్యంబున్న<br>నీ చేతనున్నదనే మాట వదలిన నాడే కరిగింతు నీ పాపాల మూట....! |
| 22. | నీ భోగాల వీడు యోగివై చేరు — పలికించు పలుకు సాయినాథుండు<br>నీ చేతి కళ్లాలు నాకొదలి చూడు — నీకర్మ వదిలించు కర్త నేనగుదున్....! |
| 23. | నీ రాత రాసేది నేను, ఈగీత పలికేది నేను, చేసేది నేను, సర్వమ్ము చేయించేది నేను<br>నీ భావదీప్తిలో దీపించునాడు.. దీవించును నేను.. నిలిపించుదు నిను చిరంజీవివై....! |
| 24. | చచ్చు దద్దమ్మల ఆ చూపులేమిటి ఇంకెంత చెప్పేది నానోరు నొచ్చెనా<br>జన్మ, జన్మ మన మధ్య సంబంధముంది జీవాత్మకై పరమాత్మ పరితపిస్తుంది భక్తులకే భక్త<br>బంగారు కొండ, ఆ భక్తికే భక్తుండ, నే నొక్కి చెప్తున్న....! |

(3) (24-09; ఇరవై ఆరవ రోజు)

| | |
|---|---|
| 25. | ఓనమాల నాటినుండి ఓం నమః శివాయ ఓం నమః శివాయ శివాయ నమః<br>వరుసగా నీకు చెప్పి, సలిపితిన్ నా ఓరుపున్ గనిపెట్టి నేర్పినట్లు<br>ఒక్కసారైనన్ నోరుదెరచి అన్నావా, నమః శివాయ శివాయ నమః యంచు....! |
| 26. | ఉంగు ఉంగు ఉంగా అంటూ ఉగ్గులలోనే ఎగ్గులు చెప్పితివవురా బొరా నామాట నేనాడు వింటివి<br>గనక హరి నామమును పల్క లేదనుచు నే వాపోవుటేల? వింత గాదే...? |
| 27. | మొక్కలనాడే వంచిన మానైన వంగునంచు సూక్తుల్, అనవసర సూక్తుల్ చేసితివిగాని బొరా !<br>మొక్కయై వంగుకాని మొద్దైనన్ పల్కుగాని మొద్దులకు మొద్దువయిన మొద్దుగ నిల్చిన<br>ఓ ముద్దుల కుమారా నీ ముద్దుల మాటలు కట్టిపెట్టి నా సుద్దులు పలుకకున్నచో నీ చిత్తము<br>వచ్చినట్లు, ఏ చిత్తటి నేలనో, చెత్తకుప్పల మూలనో.... మొక్కై, మొద్దై మెలువుము నాకేటికి....! |

| | |
|---|---|
| 28. | బిక్కల చచ్చి ఉన్నవాడ, రిత్త నడకల బికారి బ్రతుకుల కళవళపడ నిన్ను బికారిగా వదలలేక<br>నా బిగువున్ సడలించి చెప్పిన సూక్తులు చెప్పి, చెప్పి నా నోరు నొచ్చెన్....! |
| 29. | పిలిచి భంగపడి బ్రతిమాలితిన్ నే భగవంతుడనై నందుననే....! |
| 30. | పెద్దల మాటలు చద్దిమూటలన నయోక్తిని వినగలేదో నీవేనాడున్<br>చద్దన్నపు మూటవై, నా సుద్దులు విననేర్వవు బెరా ! నీ నరజన్మ ఏమని అందున్ ! |
| 31. | వద్దనన్, చెప్పవద్దనన్, నే చెప్పన్, చెప్పనన్నన్  గదిమితి ముదిమిని గనునంతలో<br>మదిన్ నను పిల్వనేర్తురని గద్గద కంఠమున చెప్పక తప్పదాయెరా....! |
| 32. | పెద్దలమాట పెడచెవిన పెట్టకు పెద్దన్న చెప్పిన పురాణమును నెకసక్కెము చేయకు<br>నీ పుక్కిట పుట్టిన పురిటి వాసనల్ వదలి కదలి హరి పదములు పట్టెదవంచు పదేపదే నమ్మిన<br>నా ఆశలు నేటికి గగన కుసుమంబేనా... ? |
| 33. | సాగర సంగమమున ఒక్కొక్క కెరటంబు, ఒక్కొక్క పగిది... నిను నట్టనడుమ ముంచి బ్రతుకును<br>సుడిగుండమువై గిరగిర లాగన్.. గడియ, గడియకు గండాలమారి పిండమై ఏమి గడింతువు....! |
| 34. | ఉక్కిరి బిక్కిరియై ఊపిరి సల్పంగ లేని కోర్కెలు నిను ఉచ్చును బట్టి లాగ నీ గళంబున బిగియునే<br>నా ఆద్యంతమైన పాదములు నమ్మిన అవతలి దరి చేరుతు నరయ గడియలోని నా ఆలాపన వింటే |
| 35. | కాలము మారినదంచు.. మారిన నీవు మరి చెప్పకు కథలు - మారెనా నీలాకాశం,  మారెనా<br>నిప్పు,  మారెనా భూమి, సాగరము మారెనా.. మారలేదే మరి సూర్య చంద్రులు, అష్ట దిక్పాలకులు,<br>దేవతల్ ప్రకృతి ఏ పరిణామములు చెందలేదు, మార్పులు మారినది నీ మదినే సుమా....! |
| 36. | కాలము నేటికీ ఆడిపోసెదవు కాలము ధర్మము తప్పక కదిలేటిదే<br>తప్పించు కొనగలేని ఈ కర్మము ఏ కాలము, ఏ కాలమునైనన్ మారంగలేదు....! |
| 37. | నీ సాగర సంగములో నీ సములై, సఖులై సంబంధీకులై కలిసెడి వారెందరో<br>కాలమును అలవాలమై కాలము దీర కదిలి పోయెదరే ఏ కాలగర్భముననో....! |
| 38. | కడలిని బలసిన ప్రాణుల్ కారే నీ వాంఛలు కబళించెన్ కదలి వచ్చుచున్న కర్మానుభవము<br>అడుగడుగు తిమింగిళముల్, సొరచేపలు నిను మింగగా వచ్చు మిత్తిన్ గాదే....! |
| 39. | నెత్తిని మొత్తుకున్న నేనాడో ఇవి తప్పవు ఇంతగా చెప్పిన ఈ గీత వింతగా చూడకు<br>ముందుంది ముస్ముందు ముసళ్ల పండగ మురిసెదవేటి నీ పడుచు బ్రతుకు పదినాళ్లేరా ! |
| 40. | అతిగా వాగెదవేల, అది నీ ఆయుఃక్షీణము, హరిన్ తెలుపంగ లేదే ప్రతిక్షణము గడచిన ప్రతి<br>గంటను గడవంగ రాదు అది ఏంతో అమూల్యము నీ కింతకు పదిరెట్లు మూల్యము చెల్లించినన్ |

| | |
|---|---|
| | తిరిగి వచ్చునా? కాలము తీర్చిదిద్దునా నిను...? |
| 41. | నేనింతకు చెప్పిన మాటకు నీ వెంతకు మది పెట్టకుంటే నీ చింతన్ మరి నే చేయన్<br>నీ చెంతన లేని బ్రతుకుపై కించిత్తయిన చింత నేనికి పడవోను సుమా ! కాంతువులే<br>నన్ను నీ కర్మలు కరిగిన నాడే నీ కాలము తీరిన నాడే....! |
| 42. | నా కేటి నీ చింత, పో, మరలిపో, నా చెంతకున్ రాలేని మీ బ్రతుకులకై నేచింతించన్,<br>విధివంచితులైన నాడు మీ విలాపముల్ క్షుద్ర ప్రేలాపనములు చెవులకు సోకనీక<br>అవురా చెడెదనన్న వానిని చెడి పోనీవు, ఇది చేటు కాలము కాదా...? |
| 43. | బ్రతుకున వచ్చు, అది రొచ్చు కనువిచ్చు ఆ యముడు వచ్చెడి లోపులన్ వేదాంతము కాదు ఇది<br>నీ బ్రతుకు అంతం నీ బ్రతుకు కడతేరక ముందే అరక్షణము నను తలచిన చాలదే....! |
| 44. | హరహర, శ్రీకర, పరమాత్మ, పరంధామ, సీతారామ, శ్రీకృష్ణ, వైకుంఠవాస,<br>ముక్కోటి దేవతల ఇలవేల్పుల ఇంటి దేవతల ముక్కోటి రూపంబుల లెక్కకు మించిన పేర్లను<br>ఏ పేరున పిలిచినా పలుకుదు నేనుకాదే....! |
| 45. | పరివర్తన చెందెదవని పదే పదే చెప్పినది విని నీవు చేసినదేమో పరిశీలించితి...<br>నిజమేదో నే పల్కనా.....! |
| 46. | నీ రక్ష ఇత్తునని నీ పరి రక్షకుండని పదే పదే పాపంబుల్ చేసి పది టెంకాయలు<br>కొట్టంగ బోవునే, నీ పాపముల్ నేర్చిన నీ తెలివికిన్ నే నేడ్వక ఏమి చేతు....! |
| 47. | నీ ఆత్మ సాక్షినై నే చెప్పిన నా ఆలాపన ఆనందమున విని ఆలయంబుల ఆ ప్రదక్షిణ లేటికి చేసెదరు<br>నీవు చేసిన నానా దుర్మార్గములు దుశ్చరితములు బాపుకొనంగ కొట్టిన కొబ్బరికాయలు<br>నాకు నైవేద్యం బిత్తువా నీ విచ్చిన నే పుచ్చుకొనుటకున్<br>ఇచ్చగించనే నీ పాపపు రుధిర పానముల్ నే చేయక పోను....! |
| 48. | అర్చన లేల? నీ మది అర్పించుట కిచ్చగింపక నే నిచ్చల పనులు చేసినన్ ముంచుకు వచ్చు ముంపు<br>అర్పణ చేయలేవా నిను, నీవు సద్యోజ్యోతి సంజాతుడవై..<br>సద్వ్యక్తివై సద్భక్తి కలిగిన..నాడు అందుకొందులే నీ భక్తి....! |
| 49. | అందుకొందులే నీ విచ్చుతులసీ పత్రము, బిల్వ దళము నే నిష్టముగా పుచ్చుకొందు<br>ఏ బాట పక్కపై మొలిచిన తుమ్మ పువ్వునైనన్ అర్పించిన అదే భాగ్యమనుచు....! |
| 50. | నీ టక్కరి జిత్తుల మారి బ్రతుకు మార్చి సద్భక్తుండవై సర్వస్వ శరణాగతి యని<br>సంపూర్ణుడ వైననాడే నే వత్తున్ సరగున వత్తున్ సద్గతి కలిగింప....! |

| | |
|---|---|
| 51. | నీవు అష్టకష్టములు పడుచు నాకు కానుకలు తెచ్చినన్ కాదు నాకు ప్రియంబు<br>భక్తిని పిలచి ప్రదక్షణ మిచ్చినన్ ప్రణామము చేసినన్ చాలు సంతసింతు....! |
| 52. | రిక్త హస్తంబంచు ఆ బిత్తర చూపులేల మనమును స్ఫూర్తితో నాకర్పణ చేసిన అది నాకు కాదే !<br>నీ కన్నులలో నీరుపెట్టి కష్టించి పండించిన నీ బ్రతుకున సంపాదించిన ఆ కాన్కలు నాకేటికి....! |
| 53. | ఓ నాపిచ్చిభక్తుడా ! దక్షణ ఏల నాకు ప్రదక్షిణ ఇచ్చిన చాలునని పదే పదే చెప్పుచుంటిగా....! |
| 54. | నీ పొట్టకు బట్టకు నీ పుట్టుకకు ముందే నే నార్జించి పెట్టితిన్<br>పంపేటి పుట్టెడు గింజలకు నీ నామధేయంబు రాసియుంచితి....! |
| 55. | పొట్టకున్ గడవదని పుట్టి మునగంగ ఏడ్తురేల నిజము చెప్పెద విను<br>జగమును సృష్టించిన ఈ సృష్టి నాది కాదే....! |
| 56. | నా సొమ్ము నాకేపాటి ఇవ్వనేర్తువో నీ సొమ్మేదో నా కిచ్చినట్లు కొమ్ములు దీరగ<br>ఉప్పొంగిన నినుగని చెప్పక చెప్పుచున్న పరమ సత్యమిది కనుగొనుమా....! |
| 57. | మరి యొకపరి చెప్పెద పరమ సత్యం నా ఆనతిలేక ఎత్తుదురా పుడమిన పుట్టుకల్<br>మీరు నా వారసులే సుమా ! నా వారసులే నారాయణ రూపుడైన నాకు, నరుడా<br>నీవేవిత్తు రిక్త హస్తములు గాక, మరి ఏడుతువని నీ నిండు మనమున్ కోరుకొంటి కదా....! |
| 58. | వ్యసనముల్ విడనాడి సద్గుణ ఖనివై నను గనినన్ కావలింతునే, నీ దుర్గుణ ఘోర కలుషాలు<br>ఆవలి గట్టున నెట్టి నిరహంకారివై గట్టిగా నా పాదములు పట్ట<br>ఓ పట్టు పట్టంగ నిను చేపట్టక నే వెడుతునయ్య నారాయణమిత్రా....! |
| 59. | చెప్పినది చెప్పి చెవిటికి శంఖము ఊదితి కాదే ముజ్జగముల్ నా శంఖానాధముల్ తరించి<br>లయించ నీవు తపించినన్ మరి వినిపింప నేర్తునే ఇది నను..చేర<br>శుభతరుణం గాన శుభ, శంఖారావముల్ పూరించితిన్....! |
| 60. | పులకింతలు కలుగక పోగ నీ వింతగ మింతల మనిషివైతివే<br>నీ జన్మేటికి చెప్పుమా ఖరమా, నరుడా, సూకరమా....! |
| 61. | చెప్పెద నిది ఆఖరిసారి చెప్పినన్ చెప్ప, నాకేది పని లేదనుకొందువో, చిన్ని సంసార మటయ్య ?<br>నాది కోటాను కోట్ల భక్తుల ముక్తుల చేయ ఎన్నెన్ని అవతారములు ఎత్తంగ వలయునో !<br>నయమున, భయమున ఇన్ని చెప్పంగ వలయున్....! |
| 62. | నయోక్తులు, చతురోక్తులు, దండనల్ చివరి యంకము కదా ఖండనల్<br>చెప్పినది చెప్పి, మరిచెప్పి, మదిచెప్పి, మది చరచుచుంటి వినవేమి నరుడా....! |

| | |
|---|---|
| 63. | నీ ఒక్కడవేమి నాకు ఒకరిద్దరు బిడ్డలను పెంచలేక అగ్గగ్గలాడిన అర్థకుడా<br>నా విశ్వ సంసారంబు విడిచి నీవెంట నీకంటి నీరు తుడువ గడిపితి నెంత కాలము....! |
| 64. | నా ప్రభోధనల్ చేపట్టలేని నీ బ్రతుకు వ్యర్థమైన అవుగాక ఏటికి చేసెదవు?<br>నా కాలము వృధా, నా సుధామయ గీతా బోధనల్ విని తరించ నీకు ప్రాప్తమున్నదా....! |

(4) (25-09; ఇరవై ఏడవ రోజు)

| | |
|---|---|
| 65. | ప్రొద్దుల వ్యర్థంబుంచుచు, ముప్పొద్దుల మింగి బ్రతుకుచున్,<br>నిద్దుర గురకలు పెట్టుచు, మొద్దుర నీ జన్మ బహు వ్యర్థంబౌ....! |
| 66. | తినుటకే బ్రతికెదవుగా బ్రతుక నందులకు తినవలె మితమౌ ఆహారమున్<br>అమితము ఏమి చేసినన్ అలమటింతువు అపై నన్నర్థించినన్ అర్ధము చెప్ప....! |
| 67. | మితిలేని సంసారమును, మతిలేని మనుషులు, కామితంబులు, అమితములై<br>అఖిలము నిండ నెటుకాంతురు ఆది మధ్యాంత రహితున్....! |
| 68. | సుఖ దుఃఖముల్, బాధల గాధలు నీదగు గత జన్మ కర్మానుభవంబున కలుగున్ కదిలిపోయె<br>కష్టదినాల కన్నీరుంచక మంచిన్ మరి కాంచగ వచ్చుననుచు జ్ఞానివై ఆలోచింప నేర్చవే? |
| 69. | అజ్ఞానివై కర్మ తప్పించుకొనక వేటికి గునగున లాడెదవు ఉగ్గుగ్గున ఒగ్గులు రంగరించి ఓ యన్న నీ<br>గళమున పోసినాడ గద కంఠము దించగ లేక కళవల పడనేల ఇది నీ కర్మము కాదే....! |
| 70. | నవ్వుచు నాటిరోజుల నుండి నేటిరోజు వరకు నువ్వు చేసిన ఘోర పాపముల్<br>నానా జన్మలకైనన్ కట్టి కుడువంగ ఆ కంటను ఆ తడియేటికి?<br>చేసిన వానికి చేసిన పాపములు చెప్పకున్నను కట్టి కుడుపున్....! |
| 71. | అన్నన్నా ! అనాదినుండి మన జాతిని నరజాతిని చెప్పకొనంగా నే నీనాటికీ సిగ్గుల చిన్నబోతిరా !<br>ఆ నరకాసురుండు చచ్చినన్ చొచ్చినవి కదా వాని గుణములు ..<br>నరుడా నీవు కావా నరకాసుని అంశము...? |
| 72. | మానవుని పగిది మంచిగ నల్గురి మంచి నెంచి - బ్రతుకంగ నేర్తువే పదిమంది నోళ్ల కొట్టి,<br>కట్టెడి మేడల పుట్టెడు  పాపపు చింతనల్ ఇటుకకు ఇటుక పేర్చినట్టు<br>పుట్టెడు నీ జన్మలకు పుట్టగతులు పుట్టగ నేర్చున్....! |
| 73. | దానవులు లేరంచు ఏ రీతిన్ ఆలోచింప నేలకో? కొమ్ముల్ లేకున్నన్<br>కొమ్ములు విసిరెడి పొగరు పోట్లంగిత్తలు కారే నేటి మానవులు? |

| | |
|---|---|
| 74. | చేటు కాలము వచ్చెను మానవులకు చేరెదరా శ్రీ చరణములు భక్తితో, సూకర వానరములై<br>పడియుందురేమో పదునారు జన్మలకు పాప విముక్తులు కారు, కాలేరు మీ మానవుల్....! |
| 75. | నరుడా నరకాసురుడు చచ్చెనని నరనర ముప్పొంగు గర్వమున్ పటాలు మంచు పది టపాసులు<br>హోరెత్తించి గుండెలు అవియకొట్ట అది నీలో దాగిన దానవత కాదా ఆలోచింపుమా....! |
| 76. | కలిమి కలిగిన నీ కరముల నిండ దండిగ ధాన్యము దానము చేయుమా,<br>బ్రతుకుదురు పదిమంది నీ దానంబున మెప్పుంటే వండి, వార్చి<br>భేదములెంచక అన్నదానము చేతువేని మాంధాతవు నీవు కావే ! |
| 77. | దీపంబుల్, దీపోత్సవములు, దీపాల తోరణంబుల, సంతరించిన సంతోషముల్<br>వెల్లివిరియగ వెల్లువలై  వెల్గింతువు వెలుతురు మహిని దానవ గుణంబు దహించ నేర్చిన కదా....! |
| 78. | అజ్ఞాన అంధకారము నీలో క్రమ్మగన్ ఆ క్రమ్మిన చీకటి చిమ్మంగలేక నీవొక చిన్న జీవివై<br>వెలుపలి వెలుగులు వేయి దీపికలు వెల్గించినన్ కల్మషమందిన నీ మది కాంతువే దివ్యదీపికల్....! |
| 79. | అనాది నుండి అధికార అహంకారములు కన్నుల కమ్మగ దురాశలకు అవి దుఃఖపు వారదులన్<br>మీకై మీరు కోరి మునుగగ ఏదేవుడైన నీపై పరి పరి తేరి చూచునే....! |
| 80. | నరాధమా! అధ మాధవుండవై  మాధవున్ మంచిగా నీ మనసున కాంచలేక<br>మానవతన్ దిగమింగి మకిలి పట్టిన మనంబుతో లోకాలకు మసిపూయ చూతువే కాని<br>మరువంబు కొమ్మవవుదువా....! |
| 81. | లేదనకుండ నిచ్చే ఆ బలి మహా బలదాతయై దివి భువి పాతాళమంటి<br>పదునాలుగు లోకంబుల దాతయై పేరొందినన్ ఆ లోకంబులు కబళింప అహంకారపు<br>లోటొకటి  ఉన్నందునే నా పదంబువెట్టి నెట్టితి పాతాళ మడుగంటన్ పడియుండ మనుచు....! |
| 82. | లోకాధి నేతైన లోకలోకాల పాలించు విధాతైన నన్నెదిరించి నాచేత కోరి చావు దెచ్చుకున్న<br>రావణ హిరాణ్యాక్షులు దానవులైన నేమి శాప వశంబుననే ననుచేరు దగ్గరి మార్గమునకై పడిపడి<br>పరమముక్తులై, మోక్షకాములై దానవ గుణముల్ మీకొదిలి నిజ ధామంబున కరిగిరేమో....! |
| 83. | కారణార్థంబు కారణ జన్ములై జన్మించిన వారిన్ చంపితివందురు ..మరి బాంబులు గింబులు<br>భువన భువనాంతరంబులు దద్దరిల్లన్ వేలకు వేల కాయంబులు కారణ మరయలేకనే కాలుడవై<br>ముక్కలు చెక్కలు చేసిన ఒక వెయ్యి నరకాసురులై ఈ లీలల చేసిన ఏ దేముడు నీ కుత్తుక<br>సహింప నేర్తునే అయినన్ సహించితి నీ దానవ గుణములు సాయిమాతనై నా దగు మమతల<br>వారధిని మిము ముంచి మదినంటిన పాపముల మురికి బోగొట్ట చూచితి యుగాల నుంచి |

| | |
|---|---|
| | యుగాదులు గడచిపోయె! |
| 84. | దంబాలకు,ఆడంబాలకు వాగాడంబరాలకు వాగినది వాగివాగి చరితలు మార్చిమార్చి నవ చరితన్ దిద్దుకొన్న నీ అవగుణంబులు ఎన్నెన్ని దీపంబుల వెల్గునైన నిను దివ్యజ్యోతిని చెయ్యంగ నేర్తునే! |
| 85. | నరకాసురుడు చచ్చెనాడు ఆనాడు సత్యభామచేతన్ ఐనన్ నేడైనన్ నిజము నీకుతెలియదు సుమీ! |
| 86. | భూమాతాంశ అయిన నరకాసురుడు నిజమాతయగు సత్యభామ చేత బడిచచ్చెన్ తల్లిని తనయుడు తల్లడిల్ల చేసిన ఆ మాత భూమాత అయినన్ ఓర్పుల గీర్పుల వహించక లోక లోక కంటకుడైన తనయుల కుత్తుకల్ కత్తిరించు నని చెప్పుటకే సుమా....! |
| 87. | కనుకన్ కనుకను అపార ప్రేమాంభోధి నోలలాడింప కరములెత్తి - మాతృమూర్తినై మమతన్ మీలో నింప మంచినెంచి చెప్పినది చెప్పక చెప్పినది చెప్పుచున్ చెప్పి,చెప్పి అలసితి....! |
| 88. | వెరపున్ లేక నరకాసుండవై అధికార దాహంబున కుత్తుకల నొత్తి పచ్చి నెత్తురు ధారలు గ్రోలంగ నేర్తువే ఎంతటి మాతనైనను నీకై వత్తున్ మరొక కొత్త రూపమున....! |
| 89. | చిందులు వేయకు వచ్చెను అంత్య కాలమున్ ఇది తుదిసారి చెప్పిన నీ తల్లి మమతల మాధుర్యమున్ గోల్పోవ కడుపు మంటను చెప్పిన వాక్కులివి....! |
| 90. | ఏటికిరా చెడబుట్టితివి నీకు చేటు కాలము వచ్చెన్ అయిన చెప్పెద మరొక మారు మంచిన్ మంచి గంధమై మరువంపు కొమ్మవై నీవు బ్రతుకుతు పదిమందిని బ్రతికింపనేర్చు బ్రతుకే బ్రతుకై...! |
| 91. | కోపంబు కారణంబున కల్గిన ఆకారమున ప్రాణము దీయు నీవా విధాన కర్తవు ! నిను సంహరించుటకు ఎన్నెన్ని కారణంబులున్న కినిసినన్ విధాతకు దాత విశ్వ సంధాన కర్త నే నిను సంహరింపక నుంటినే కారణంబు చెప్పుమా....! |
| 92. | ఎగ్గున్ చేసిరంచు పాప పుణ్యముల్ ఎంచక ఉసురులు తీయు నీ వసురుడవై, నే నొప్పుకున్న నీ వధికారివని ఏదేది..? పోయెడి ఒక నలుసుకున్ ప్రాణంబులు పోసి నిల్పంగ నాకు చూపవే....! |
| 93. | ఉసురున్ పోయగలేని — నీవొక అసురుడవై ఆయువుల్తీయంగ ఎవడురా నీకిచ్చెను అధికారము ? |
| 94. | మీ గుణములు నాకున్నన్ వేలాది ప్రాణములు వేలకు వేల జీవులన్ ఇలన్ సృష్టింప విశ్వాధికారినై ఆకారణంబునన్ ఏనాడో తీసియుండెడి వాడనే నీవగు ఉసురులు....! |
| 95. | సృష్టి పుష్టిని చేయగ లేని నీవా స్రష్టవు సృష్టి నాకిష్టం బొంది నా బంది నా సందిట వుంది విశ్వసృష్టికి విష్ణుమూర్తిని కాదని పరిహసింప ముక్కలు సేతు ముష్కరుడా మమతలు అడ్డవింక....! |
| 96. | అడ్డాలనాడే నా బిడ్డలన మమకారంబు గడ్డంబులు వచ్చి అడ్డగాడిదలై అజ్ఞానులైన నాడే వదలితి నేను అన్నన్న తిలోదకములు, ఆ రక్కసులను వధించిన సంతసము దక్కనీక |

| | |
|---|---|
| | ఇంటికొక రక్కసులై నిలిచిరే నిను మట్టు పెట్టగ ఓర్తునే....! |
| 97. | మంటలు రేపెడి దీ మీ పోత్సవములు మలయసమీరముల మంచిమాటలు చెప్పంగ మరి కృష్ణుండనై, విష్ణుండనై, రాను దండనాధికారినై అడుగడుగున దండింతు మాటవినకున్న - అణ్వస్త్రమై మండింతు మీ అణ్వస్త్ర తంత్రములు గని ననుకాదని ఏడేడులోకములు దాకిన నా కనుగవన్ దాటలేని శక్తియున్నన్ భరించితి మాతనైన కారణంబున మీ ముక్తిన్ కోరితి ఇంతసేపు.! |
| 98. | అయినన్ దీవింతులే నీ మాతనై మంచిగ బ్రతుకు నీ బ్రతుకునన్ దీపావళులు మరియిన్ని వెలిగించు ఒక్కొక్క ప్రమిద ఒక్కొక్క మంచిగుణము పంచగ పదిమందికి మంచిగా బ్రతుకు మనిషివై....! |
| 99. | ఎంచకు నిజముగా దోషములున్న, పదిమందిని వేలెత్తకు క్షమింప నేర్తును క్షమాధరుండవై వర్ధిల్లు చిరంజీవివై....! |
| 100. | భువి నీ కర్తవ్యము తీరునంత వరకు తుమ్మినన్ చిరంజీవ అని నీకున్ నీ వనుకొన్నట్లు నేనంటిన్ నా పదమంటిన దివ్యపదమున్ చేర్పేద నంటిన్....! |
| 101. | శుభ శుభ శుభాకాంక్షలు శుభ శోభన జ్ఞాన విజ్ఞాన దీప కళికలై ఇంటింటికి వెలిగి వెలిగించి పునీతులు కండు ఆనాడే పుణ్య దీపావళి....! |

(5) (26-09; ఇరవై ఎనిమిదవ రోజు)

| | |
|---|---|
| 102. | కలిలో కామితములు అణంచగ లేరు, కర్మసన్యాసమున్ అందెదవేమి ! ఆ శక్తియె లేక కర్మలాచరించినన్ నీ కంటగ బోవు కర్మల ఫలంబుల్ నిరాసక్తుండవై నిజధర్మములు నడుపుము నీవే నిజమగు కర్మసన్యాసి వగుదువు....! |
| 103. | నా కనులు చూచుచున్నవి, నా చేతల్ చేయుచున్నవి, నేను కాదు చేసినదటనుచు ఇంద్రియ ధర్మములు కర్మల పగిదిని పరిభ్రమించు చున్నవంచు నిరాసక్తుండవై కాలము గడిపిన అవుదువే కర్మయోగివి....! |
| 104. | రాగద్వేషములు విడ నాడు : ఆనాడు ఎవ్వడు ద్వేషించ నేర డెవ్వనిన్ జగతిన్ రాగద్వేషాది ద్వంద్వముల్ జయించిన సుఖియౌ సంసారముల్....! |
| 105. | రాగానురాగంబున అసూయా ద్వేషములు రానీయకున్న నిష్కపటివై నీవు.. నిను సరిదిద్దు కొనుటయే గాక నీ సరివారలటంచు సర్వులగాంచు సందేహమేల సర్వేశ్వరుడు చెంతకు చేర్చున్! |
| 106. | ఇంద్రియ భోగ లాలసముల లాలన చేసేదవేమి మీ మానసము జోకొట్టి మదించి మరివిచ్చి విజృంభించి కళ్ళెములు వదిలితివేమి త్రుళ్ళింతలై నీ మానస్తరంగములు |

| | |
|---|---|
| | నిను కాల ద్రొక్కుటయే గాక మహి...మదించి ముంచగ చతునే....! |
| 107. | ఇంద్రియములు, నీ పంచేంద్రియములు పగ్గములు వేసి ఉగ్గడించుట యొక మార్గమౌ ! ఇందిరారమణుని చేరు రాచబాటపై మోహ వ్యామోహము లడ్డంకులు వచ్చినన్ అడగ అణగార్చి పోనాడెడి నిష్టన్ కృష్ణం, విష్ణుం జేరంగల సుమార్గమున్నదే, సుతుడా....! |
| 108. | ముక్కు మూసి అరికట్టిన కోర్కెలెల్ల నీ మనసులోని అట్ట అడుగు తెరల నక్కియుండు అవకాశము వచ్చెనేని విచ్చలవిడి నీ ముముక్షు వేషము లెక్కన్ చేయక బహిర్గతమౌ అనేక మార్గముల...! |
| 109. | ముక్కు మూసినంతనే నీ అక్కున చేరదే కాంత అనుచు ఏకాంత రవముల ఏకాంతమున కాంత కన్నుల డాసినన్ కామితములు కాల్చుక దినగ కాంతను నిజ కాంతను సేతువు గాని శ్రీకాంతుని ఏకాంతంబున చేరంగలేవు సేవ చేయలేవు....! |
| 110. | కనుక కామితంబులు అణచకు కర్మల కరిగింపలేవు మరి కల్లు జన్మలకు కారణంబులగు....! |
| 111. | కర్మలు సేయ నొల్లని వాడు కర్మయోగి అవుచు నంచు కళ్ళు మూసుకొని అంధకార బంధురమున అడుగిడుటే కాక అనుచరుల అధమ పాతాళమున పడవేయుదువేమో అవుదువు అప్పుడు కర్మయోగివి కాక ఉపా కర్మయోగివి....! |
| 112. | కనుకన్ కనువిప్పు కలిగి నీ బ్రతుకున్  భగవంతు దలచి ఫలాపేక్ష రహితుడవై నిర్మల మనస్కుడవై తోయము, ఫలములు, జలము ఏది నీకిచ్చిన భగవర్పితమనుచు బ్రతుకు.. బతుకు అనాడే నీ బ్రతుకు పూర్ణ కుంభమౌ....! |
| 113. | కర్మయోగి వంచు కనుల ముందరి కర్మము సేయకుంటివేని ధర్మము తప్పక.. కనకమును, కంచున్ ఒక కంట కను, మనః స్థితి నందిన నాడే నీ కనుల ముందర కమలాకాంతుని కందువు....! |
| 114. | ఇచ్చున్ పుట్టించిన ఆ దేవుడు, నా పొట్టకు పెట్టడే యంచు పుట్టిన పురిటికందు వలెనే మనసున్ పెట్టక చేతన్ చేయక ఇచ్చిన ఈ చేతులెందుకో? నీ నుదటి రాతలెందుకో నొక్కనిముషము ఆలోచించుము! |
| 115. | పుట్టిన పసికందులు రెక్కలొచ్చు వరకు తల్లిదండ్రులు నిక్కముగా ప్రేమగ సాకుదురు..నోటన్ పాలు, నీళ్ల, ఔషధంబులన్, ఉగ్గులన్ అనుక్షణము రక్షకులై చూచుచుందురే సంరక్షకులై....! |
| 116. | విజ్ఞత కలుగు విద్యల సమర్థులు చేసి సమయోచిత కర్మల సమయము వచ్చెననుచు సంసార రథచక్రములు నడిపింప సారథిచేసి తరుణ వయస్కుల సమర్థుడంచు కళ్ళెములిత్తురు ! |
| 117. | అసమర్థతన్ బ్రతుకు నడిపెదవేమి గతుకులపడి.. గల్లంతవు బ్రతుకు |

| | |
|---|---|
| | పగ్గము పట్టి క్షణ, క్షణము పరమాత్మను నమ్మి బరువు బాధ్యతలు నీవు మోసిన నాడే నే తిప్పుదు సుదర్శన చక్రము నీ మార్గము సుగమం చేయ ఇది కర్మయోగి బాధ్యత సుమ్మీ....! |
| 118. | కన్నబిడ్డటంచు మమకారము ఉండినన్ చిన్ననాటి వలె ముద్దల్ నోటికి నందింప ముదిమి వచ్చు వరకున్ నీ సమర్థత నే నదమన్ నీ కరముల కన్నుల పదముల్ ఉపయోగించ ఏనాటికి నేర్తువు....! |
| 119. | ఏడ్చిన శిశువు క్షీరము నిచ్చు మాత ఈనాడు సమయోచిత ధర్మంబులన్ నీ నోటన్ పోయునే కాని చన్ను గుడుపు సమయంబు కాదంచు, చన్నున్ గుడపదు....! |
| 120. | చనుకాలము మరలి వత్తునంచు నీవాశించినన్ అశాశ్వతమౌ నీ బ్రతుకునన్, అవిటివై, కుమ్మరి పురుగై, బ్రతుకు వెళ్లదీయగ సమయోచిత ధర్మ కర్మములన్ సమర్థివై నడుపుట నీ ధర్మంబు కాదా |
| 121. | సంరక్షకుడనైన ననుతలచి నీ బ్రతుకు కళ్ళెముల్ సక్రమంబునన్ లాగినన్ సన్మార్గంబునన్ నను జేరెదవు కర్మయోగివై....! |
| 122. | కంచము నందు కూడు పెట్టనే, కూరిమి చేతును గాని కలపన్ : నీ కరముల కాంచన్ కన్నుల కలిపి ముద్దల గలిపితిని ఆలోచింపగ నిచ్చితి మేధన్ ఉపయోగించుట సమర్థుని లక్షణమౌ....! |
| 123. | అది నే చేసినన్ నీది అవిటి బ్రతుకు కాదే ! తనయా ! అసమర్థుడైన తండ్రిని లోకుల్ దండింతురు ఇది ఏమి పెంపకమంచు....! |
| 124. | అందున్ ఇన్ని విధముల ఉపమానములు ఉపయోగించి లోకులకున్ ఉపయోగించుకొన ఉప-వర్ధమానుడై వర్ధిల్లన్ ఇంతగా చెప్పితి తండ్రి సు-మనస్కుండనై ! |
| 125. | కన్నుల తెరచి కాంచుము.. కామితములు, శ్రీకాంతు ఇచ్చలు కలిగినదేదో గని ..కాలము సంతృప్తిగా బాధ్యతల్ సక్రమంబున నిర్వహించ సంరక్షకుడనై నే చూతు నేనొక విశ్వ సంసారినే.! |
| 126. | కర్మయోగివి కాగలవు కరతలామలకమంచు కడు, కడు రయముల నూరిపోసితి కాదే అర్థము అది నీ కర్మంబనుచును కాలమునకు వదిలెదను కాలగతి నందగా....! |
| 127. | కర్మసన్యాస యోగమేమి చేతువు కర్మయోగివి కాలేని నాడు మార్గములు బహు కష్ట తరములు ఇచ్చలు కట్టగట్టి నడి సాగరమున మరవలేకున్న మరి లేవకుండ మునగదీయు....! |
| 128. | చంచలమైన నీ మానసప్పుడే ఎన్నాళ్ళ కైనన్ ఒక్క నిముషము వ్యామోహమున చలింపగ ఎన్నేళ్లు ఉగ్గపట్టిన నీ జప, తపములు కర్మ సన్యాసము కాలందన్ని భ్రష్టుడవుదువే....! |
| 129. | కష్టతరమవు జ్ఞాన, సన్యాస యోగము కాంచగ దారులు కలిన తరములు క్షణములు కంటకంబై గుచ్చున్ వాడిన వాంఛల నీ మనసున ముచ్చులై.. |

| | |
|---|---|
| | ముముక్షువు లందరి లోపల నీ కాళ్ళకు ఉచ్చులు లాగుదురు....! |
| 130. | వెనుకకు బోవ మార్గము కనలేవు, ముందుకు ఏగలేవు ముముక్షుండవై రెంటికి చెడ్డ రేవడిగా<br>నీ బ్రతుకు ముంచుకు వచ్చు మృత్యువు ఇంతలో.. కనుకన్ కర్మ సన్యాసివి కాలేవు<br>కడు కష్ట తరమౌ కర్మ యోగివి కమ్ము ఇష్ట తరముగ నీ కిచ్చిన బ్రతుకున సంతృప్తిగా<br>కరముల నుంచినదేదో కమలా కాంతుడు కర్మల నంటక కర్మయోగివై అనుభవింపుమా....! |

(6) (27-09; ఇరవై తొమ్మిదవ రోజు)

| | |
|---|---|
| 131. | చెప్పితి భక్తికి ఎన్ని మార్గములు ఎన్నుకొన నీ జ్ఞానమెంతో తెలియున్<br>చెప్పెడిది నే చెప్పెద చేతనైన మార్గము లెన్నో....! |
| 132. | చిత్తశుద్ధిగా నే చెప్పుటకే యుంటి చిత్తమును నాపై పెట్టితివేని<br>కర్మ జ్ఞానములు నీవు గ్రహింపన్ జ్ఞానోదయంబౌ....! |
| 133. | వచ్చెడివాడే తా వచ్చును తరియింపన్ భక్తిగ...నీ శక్తిని బట్టి నీ కనువగు మార్గము నీ<br>వెన్నుకొనంగా సక్రమ యోగంబున్నను నాదగు సుద్దులు విన పరిశుద్ధుండవై చేరగ వచ్చెదవు....! |
| 134. | చెప్పుట వరకే నా ధర్మము, నను కనంగ అన్వేషించు మార్గముల్ కడు కష్టంబన్న<br>అది నీ కర్మము నాదగు వాడే నీ కర్మము నాదగు వాడే నా దరికి వచ్చు నను దర్శించి<br>తరించున్....! |
| 135. | నా ఆనతి లేక రాలేరెవ్వరున్ నా దరికి నీ అజ్ఞానము వదిలి<br>పట్టిన ఆద్యంత వ్యాప్తమైన నా అడుగుల పరమ కైవల్య పదమిత్తు సాయి పరమాత్మనై....! |
| 136. | జ్ఞానములు సంపాదింప జ్ఞానయోగివి కానక్కరలేదు..<br>యోగివంచు అలరిన ఆడంబరములు అధికమౌ! |
| 137. | నీ ఆత్మ ఆదినారాయణుని కలువ నహంకరించు : అహంకారం బంకురించిన<br>మద, మోహ, మాత్సర్య, లోభముల్ - శత్రువులై నిను మట్టు బెట్టుటకు సరగున చేరు నీ చెంత<br>నిను వశము చేసికొనుటకు నరుడా ! వినుమా నారాయణుని మాట....! |
| 138. | మబ్బులు కమ్మిన ఆ రవి తేజములు పగిది — జ్ఞానము, అహంకార, మద, మత్సరముల,<br>మాయపు తెరలు నిను మట్టు బెట్టంగ ఆ మదన మోహనునికై<br>పిడికెడు మనసైనన్ పిలిచి ఇవ్వంగ నేర్తువే....! |
| 139. | కనుకన్ జ్ఞానయోగము కంటే కర్మయోగివయిన నీ కన్నుల ముందరే |

| | |
|---|---|
| | కనగలవు కమలాకాంతుని కరుణా కటాక్ష వీక్షణములన్, కటకట పడకుండగనే....! |
| 140. | నీవున్ నీవు కావు నీ చేతల్ ఆ చైతన్యమూర్తి చేత నిలిపి..నీ ఇంద్రియముల్ విషయ భోగ వాసనలన్ బడ నిర్లిప్తతన్ వాని ధర్మముల్ మానక నిర్వర్తించనీ....! |
| 141. | బాహ్యమునన్ నీ ధర్మమునన్ నీ బాధ్యతల్ నిర్వర్తించుచున్<br>అంతరాత్మలో అంతర్యామిని నిల్పి, సదా ధ్యానింతు వేని, సచ్చిదానంద మూర్తి వవుదువే....! |
| 142. | ఎన్నడు శోక, హర్షముల పొంగక, కుంగక సముండై .. స్థితప్రజ్ఞత నందిన అందం గలవు సచ్చిదానందమూర్తిన్ నందనందనుని పొందున్, సదా ఆనందమూర్తి వగుచున్....! |
| 143. | తినుచున్, త్రాగుచున్, చూచుచున్, చేతన్, రాతన్, సర్వ బాహ్యేంద్రియ, అంతః కరణము లందు<br>ఇందిరా రమణుని పాదారవిందముల సదా సర్వస్వము నీవు చేయు పనుల సమర్పించిన<br>సమతా యుక్తిన్ సచ్చిదానంద రూపున్ సర్వ ప్రాణులన్ కానంగ నేర్తువు....! |
| 144. | సదా బ్రహ్మతత్వము నందన్ ఆ బ్రహ్మమునంద ఇహమంతన్ బ్రహ్మనందమున నోలలాడంగలవు! |
| 145. | నోటికి హరి నామస్మరణ కంటికి కరుణామూర్తి రూపున్ సదా రామ నామ స్ఫురణంబు..<br>జప, తపో, ధ్యానముల్ ప్రొద్దులు  పుచ్చ పురుషోత్తము డిచ్చు పుణ్యగతులు....! |
| 146. | నినుమెచ్చ నీ ఇచ్చలు ఇందిరారమణుని సొత్తుగ చేయుము నీకై నివేది చేసికొందు నా పనులెల్లన్<br>భగవదర్పితమనుచు అన్న ఇహంబు ఈది భవంబుదాటి అందగలవే భగవంతుని పొందు! |
| 147. | ఏ తత్వము నీ తత్వము వంట పట్టదనుచు తనువును మనసున్ భగవదర్పితము చేసిన<br>బహు బంధములు దాటించి పరబ్రహ్మన్ చేర్తునుగా పరమాత్మ నైన నేను....! |
| 148. | పరమ శాంత బ్రహ్మగ భాసిల్లగ — ద్వేష, దోష రహితుడవై అడుగడుగున ఆ వైకుంఠవాసుని అడుగులే భాసిల్లగ భావింతువే జగమెల్ల సాయి సచ్చిదానంద రూపంబుగన్....! |
| 149. | సర్వస్వ శరణాగతి యని, సతతము నను నెదనమ్మిన జాలును<br>పిలచి, తలచి, తరచి తరచి, తరలింతు నిను భవతరణిగన్....! |
| 150. | తనువు మనసు నా కర్పింతువేని తరలివత్తు నే కల్పతరువునై<br>నీ కామితములు తీర్చి మోక్ష కైవల్య పదముల చేర్తు....! |
| 151. | కోరిక లుగ్గబెట్టి, ఇంద్రియములు కట్టగట్టి, ఏ కాననమున కేగిన ఏ ఒక్క బలహీన క్షణంబున నైనన్ అవకాశము వచ్చెనేని, అరికట్టిన కామ, క్రోధ, మద, మోహ, లోభ,<br>మాత్సర్యముల్ అంతః శత్రువులై మట్టుబెట్ట చూచునే....! |
| 152. | కనుకన్ జ్ఞానయోగి కంటే సదా తినుచు, త్రాగుచు, చూచుచు, చేయుచు, సంభాషించుచు, |

| | |
|---|---|
| | నిద్రించుచు, అర్చనలు చేయుచు, ఇంద్రియములు వాని ధర్మము - అవి నిర్వర్తించుచుండెనని తలచుచున్, కర్మల ఆసక్తి చూపక - నిర్వర్తించుదువేని,<br>ఆ నిర్వికార మూర్తి గనుదు, అందున ఆ ఆనందమూర్తిని....! |
| 153. | సదా నీ తలపున ఆ వంశీ మోహనుని వశంబు చేసితివేని నిను సంరక్షించుచు<br>కర్మల నీ కంటనీక కంటకమవు దారులు సులభతరము చేయుదును శ్రీకాంతుని పాదంబంటగ....! |
| 154. | సచ్చిదానంద మూర్తివి చేరుటే కాదు ఇహము, పరము సచ్చిదానంద మూర్తివి నీవై అలరారవే....! |
| 155. | సదా సాయి జప ధ్యానముల్ సదా సాయి నామ పానముల్ సదా సాయి చరణామృత సేవలు<br>సదా సాయి రూప గానముల్ చేయ సచ్చిదానంద రూపంబునై నే సాక్షాత్క రించనే....! |
| 156. | ఇది కాదని నరులు, భజన పరులు, కామితార్థులు మోక్షం బందలేరు ఇహమే ఇరకాటమై ఇక్కట్లు దోప పరంబు చేరుమాట ఆ పైని కదా జవదాటకుడి సాయినాథుని మాట శ్రీరంగమునకు బాట.! |
| 157. | సచ్చిదానంద మూర్తి అనుచున్ - గురువులకు గురువు నేనే అనుచున్ నాపై తిరగబడి సద్గురు<br>ఉపదేశములు నాకే ఇచ్చెద ననుచు ఇప్పట్టున అహంకరించి<br>నీవెక్కడ చత్తువో యనుచు చూచు చుంటినే....! |
| 158. | నరులు అహంకారాంభోది నిండ మునిగి చత్తురు - ఆపై నా నీ బేధములు ఎన్నక ఖేదముల నందెదరు ...! |
| 159. | నాడు ఆ పౌండ్రక వాసుదేవుడు తానే నారాయణుడనుచు శంఖ చక్రములు ధరియించి,<br>నే గొల్లపిల్లడి ననుచు రాజార్హత లేదనుచు అహము అంకురించిన నాపై కత్తులు కట్టి కథ కైన మిగలక కంచికి చేరక, అహంకారమున అడుగంటే నిహతుడై నిర్దాక్షిణ్యంబుగ....! |
| 160. | పరుడవు నీవు కావంచు నే నిను కాంచెదననుచు ప్రియ వాక్యములు నా నెచ్చెలి కాడ వనుచు ముచ్చటించితిని నీతో నేను నా చిననాటి కృష్ణ పరమాత్మ ముచ్చట నంద నందనుండనై....! |
| 161. | నీ నరజన్మల అహంబు ఉగ్గుపాల వంట బట్టున్ అన్నపూరితమౌ మీ కాయములు<br>అహంకారములు పెంచును నీ తప్పు కాదు నీవు తినెడి ఆ అన్నపు మెతుకులదే అని<br>తలంచి ఆత్మీయతా భావమున ఎంచి నీ ఆత్మను తట్టి అహంకారము పోనడవ<br>సాయినాథుండనై సరగున చెప్పితి సద్గురూప దేశము....! |

ॐ ॐ ॐ